తెలంగాణ శాసనసభ
తెలుగు దినపత్రిక
దినపత్రికలో
అన్ని రకాల ప్రకటనలు
అడ్వర్టైజ్మెంట్స్ మరియు
వార్తల కోసం
సంప్రదించండి: 9100900931

TELANGANA SHASANA SABHA    TELTEL/2016/68867

# తెలంగాణ శాసనసభ
తెలుగు దినపత్రిక

Published from Hyderabad,Rangareddy,Nalgonda,Mahabubnagar, Khammam,

తెలంగాణ | సంపుటి : 02 | సంచిక : 200 | ఎడిటర్ : పోలగోని రాజేష్ | బుధవారం 25 డిసెంబర్ - 2024 | పేజీలు : 8 | వెల : 04/-

# కొత్త సంవత్సరంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభం




## ఆర్థిక పరిస్థితి బాగాలేకపోయినప్పటికీ
## 20 లక్షల ఇళ్లు నిర్మిస్తాం!:

- ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల సర్వేలో వేగం పెరిగిందన్న మంత్రి
- 80 లక్షల దరఖాస్తుల పరిశీలన జనవరి మొదటి వారానికి పూర్తవుతుందన్న మంత్రి
- సంక్రాంతి నాటికి ఇళ్ల నిర్మాణాన్ని ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని వెల్లడి

**శాసనసభ/ హైదరాబాద్ :** వచ్చే కొత్త సంవత్సరం(2025)లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభించనున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా 32 లక్షల కుటుంబాల ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుదారుల సర్వే పూర్తయినట్లు తెలిపారు. త్వరలో ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన వెబ్‌సైట్, టోల్ ఫ్రీ నంబరును అందుబాటులోకి తీసుకొస్తామని పొంగులేటి శ్రీనివాసరెడ్డి చెప్పారు. హిమాయత్‌నగర్‌లోని హౌజింగ్ కార్పొరేషన్ కార్యాలయంలో ఉన్నతాధికారులతో ఇందిరమ్మ ఇళ్లపై మంత్రి సమీక్ష నిర్వహించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పర్యవేక్షించేందుకు రాష్ట్రంలోని 33 జిల్లాలకు 33 మంది ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ స్థాయి ప్రాజెక్ట్ డైరెక్టర్లను నియమించినట్లు మంత్రి తెలిపారు. ఏటా నాలుగున్నర లక్షల చొప్పున వచ్చే నాలుగేళ్లలో కనీసం 20 లక్షల ఇళ్లు నిర్మించనున్నట్లు పొంగులేటి శ్రీనివాసరెడ్డి చెప్పారు. నిన్నటి వరకు 32 లక్షల దరఖాస్తుల సర్వే పూర్తి చేసి మొబైల్ యాప్‌లో నమోదు చేసినట్లు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ విధివిధానాల మేరకు యాప్‌లో వివరాలు నమోదు చేస్తున్నట్లు పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కొందరిని తిరస్కరించినప్పటికీ పూర్తి నిధులను రాష్ట్ర ప్రభుత్వమే భరించి వారికి ఇళ్లు ఇస్తామన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలపై త్వరలో ప్రత్యేక విధివిధానాలు ప్రకటించనున్నట్లు తెలిపారు. వారం రోజుల్లో ప్రత్యేక ఫిర్యాదుల విభాగాన్ని ఏర్పాటు చేస్తామని, వెబ్‌సైట్, టోల్ ఫ్రీ నెంబర్లను అందుబాటులోకి తెస్తామన్నారు. ఫిర్యాదులపై వెంటనే స్పందించి చర్యలు తీసుకుని ఫిర్యాదుదారునికి అప్‌డేట్ చేసే వ్యవస్థను రూపొందించనున్నట్లు తెలిపారు. గ్రామానికో రెవెన్యూ ఉద్యోగి నియామకానికి కసరత్తు జరుగుతోందని, త్వరలో సుమారు 1200 మంది సర్వేయర్లను నియమిస్తామన్నారు. గత ప్రభుత్వం అసంపూర్తిగా వదిలేసిన ఇళ్లను నిర్మిస్తామన్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హైదరాబాద్ నలువైపులా వంద ఎకరాల్లో మధ్యతరగతి ప్రజల కోసం ఇళ్ల నిర్మాణం చేపట్టనున్నట్లు మంత్రి తెలిపారు. సమావేశంలో గృహ నిర్మాణ శాఖ ప్రత్యేక కార్యదర్శి జ్యోతి బుద్ధ ప్రకాష్, ఎండీ గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

## వారు పడుతున్న ఇబ్బందిని
## రేవంత్ రెడ్డి,నేను గమనిస్తున్నాం



- సర్పంచ్‌లు, ఎంపీటీసీ, జెడ్పీటీసీల బిల్లులను విడుదల చేయాలనుకుంటున్నామని వెల్లడి
- పెండింగ్ నిధులపై బీఆర్ఎస్ నేతలు ఎంత తక్కువగా మాట్లాడితే అంత మంచిదని వ్యాఖ్య
- రూ.10 లక్షల లోపు ఉన్న వాటిని తొలుత విడుదల చేయాలనుకుంటున్నట్లు వెల్లడి


మిగతా »»4లో

## రైతు భరోసా పై చర్చ..



**శాసనసభ / హైదరాబాద్ :** రైతులకు విత్తనాల ఇబ్బంది కూడా లేకుండా ఉండడానికి వ్యవసాయ శాఖ ఆదేశాలు ఇవ్వడం జరిగింది అని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. రైతు భరోసాపై క్యాబినెట్ సబ్ కమిటీ జిల్లాల్లో పర్యటించింది. శాసన సభలో కూడా రైతు భరోసా పై చర్చ జరిగింది..జనవరి 30 న జరిగే క్యాబినెట్ లో నిర్ణయం తీసుకుంటారని ఆకాంక్షిస్తున్న. జనవరిలో పంటలు వేసే సందర్భంలో రైతు భరోసా అందుతుందని ఆశిస్తున్న. ఇక మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రాష్ట్రంలో ఉన్న ఏ ఏ ప్రాజెక్టు ల ద్వారా ఎన్ని నీళ్లు ఇవ్వాల్సి ఉంటుందనే పై సమాచారం తీసుకోవడం జరిగింది. నీటి లభ్యత ,తాగు నీటిని ఎంత అవసరం ,వ్యవసాయానికి ఎంత అవసరం అని ప్రభుత్వం దగ్గర సమాచారం ఉంది. 90 రోజుల పాటు ఆన్ అండ్ ఆఫ్ సిస్టమ్ ద్వారా నీటి సరఫరా ఉంటుంది రైతులు సద్వినియోగం చేసుకొని పంటలు త్వరగా వేసుకొని సరైన విధంగా వ్యవసాయం జరపాలని విజ్ఞప్తి చేస్తున్నా. రైతు రుణమాఫీ 2 లక్షల వరకు జరిగింది.. కుటుంబ నిర్ధారణ అయినా వారికి కూడా రుణమాఫీ జరిగింది. మార్చి వరకు 2 లక్షల పైన ఉన్నవారికి పైన డబ్బులు చెల్లిస్తే పైన రుణమాఫీ జరుగుతుంది అని పొన్నం ప్రభాకర్ తెలిపారు.

## ధాన్యం కొనుగోళ్లు లేక రైతన్నల ఆందోళనలు



**శాసనసభ / హైదరాబాద్ :** ధాన్యం కొనుగోళ్ల విషయంలో కొన్నది కాకరకాయ.. కొసిరింది గుమ్మడికాయ అన్నట్లు కాంగ్రెస్ సర్కార్ తీరు ఉన్నదని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఎక్స్ వేదికగా విమర్శించారు. రాష్ట్రంలో 1.53 కోట్ల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం ఉత్పత్తి అయితే ప్రభుత్వం కొన్నది 46 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే అని పేర్కొన్నారు. రైతుభరోసా కింద ఎకరాకు ఏడాదికి రూ.15 వేల కోట్లకుగాను గత వానాకాలం, యాసంగి కలిపి ఎగ్గొట్టింది రూ.26 వేల కోట్లు అని చెప్పారు. క్వింటాలుకు రూ.500 బోనస్ అని రైతులలో ఆశలు రేపి దొడ్డు వడ్లకు.. తెడ్డు చూపి, సన్న వడ్లకు సవాలక్ష కొర్రీలు పెట్టి విదిలించింది కేవలం రూ.530 కోట్లు అని మండిపడ్డారు. అసలు రైతుకే భరోసా లేదని, ఇక కౌలు రైతులు, రైతుకూలీల ఊసెక్కడిదని ధ్వజమెత్తారు. కల్లాల వద్దకే కొనుగోళ్లతో కెసిఆర్ ప్రభుత్వంలో రైతుకు భరోసా కల్పించామన్నారు. కల్లోల కాంగ్రెస్ పాలనలో ధాన్యం కొనుగోళ్లు లేక రైతన్నలు నిత్యం ఆందోళనలు చేస్తున్నారని విమర్శించారు. జాగో తెలంగాణ జాగో అంటూ కెటిఆర్ ట్వీట్ చేశారు.




## ముల్కీ రూల్స్ పోరాటం నుంచి
## తెలంగాణ ఉద్యమం వరకు పుస్తక రూపం తేవాలి

**శాసనసభ / హైదరాబాద్ :** యుద్ధం వద్దు – శాంతి ముద్దు అంటూ అఖిల భారత శాంతి, సహృద్భావన సంస్థ మాజీ అధ్యక్షుడు, తెలంగాణ మాజీ ఎమ్మెల్సీ కొంపెల్లి యాదవరెడ్డి రాసిన 'నట్స్ అండ్ బోల్ట్స్ ఆఫ్ వార్ అండ్ పీస్' పుస్తకాన్ని హైదరాబాద్ రవీంద్రభారతిలో సీఎం రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. శాంతిని కాంక్షిస్తూ 35 ఏళ్ల సుదీర్ఘ అనుభవంతో ఈ పుస్తకం రాయడం గొప్ప విషయమని సీఎం కొనియాడారు. నేటికీ వర్గాల మధ్య పోరుతో దేశంలోని కొన్ని ప్రాంతాలు అట్టుడుకిపోతున్నాయని, అలాంటి చోట శాంతి నెలకొనాలని సీఎం కాంక్షించారు. ముల్కీ రూల్స్ పోరాటం నుంచి నేటి ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం వరకు ప్రత్యేక పరిణామ ఘట్టాలపై కూడా పుస్తకం తీసుకురావాలని సీఎం కోరారు. శాంతి తనంతట తాను రాదని.. దానికోసం అందరం కృషి చేయాలని, క్షిపణుల కోసం కాకుండా శాంతి కోసం ఖర్చు చేయాలని యాదవరెడ్డి పిలుపునిచ్చారు. ప్రపంచ వ్యాప్తంగా చాలా ప్రచ్ఛన్న యుద్ధాలు కూడా శాంతియుతంగానే జరిగాయని అన్నారు. పార్టీలకు అతీతంగా సీపీఐ, సీపీఎం, కాంగ్రెస్, భారాస, భాజపా నేపథ్యాలున్న పలువురు నాయకులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. మూడో ప్రపంచ యుద్ధం జరుగుతుందేమోననే సంకేతాలు వస్తున్న వేళ శాంతిని కాంక్షిస్తూ ఆ పుస్తకం తేవడం ఆహ్వానించదగ్గ పరిణామమని వక్తలు కొనియాడారు. ఈ సందర్భంగా యాదవరెడ్డి దంపతులను సీఎం సత్కరించారు

## స్ఫూర్తి

**అ(హ)త్యాచార భారత్ వెలుగుతోంది.**
**- భూతం ముత్యాలు**

నా దేశంలో ప్రాంతం ఏదైనా
నిర్భయంగా జరుగుద్ది అ(హ)త్యాచారం
మెజారిటీ ప్రజల మెప్పుకోసం
పేదజనం మానప్రాణాలు బలిదానం
రాం రాం
ఇదే నా దేశ సనాతన ఆచారం

బాధితులెంత అరిచి గీ చేసినా
ఏ పల్లె, పట్టణంలో జనజీవనం
స్తంభించలేదు యువత
నిరసనకారులుగా మారలేదు

మహిళలపై దాడులకు వార్తాపత్రిక ,
శీర్షికల ఫోటోఫీచర్ కనిపించదు
టివి ఛానల్స్ లో చర్చలు ఉండవు.
కొవ్వొత్తుల ప్రదర్శనలు ఉండవు

పార్లమెంట్‌లో చర్చకు తావులేదు
మనస్సాక్షి మౌనం దాల్చిన ప్రధాని
దేశ ప్రజలను ఉద్దేశించి
ప్రసంగించలేదు.

కులమత కుమ్ములాటలో
చట్టం తనపనితాను చేసుకు పోతుంది
షరామామూలే ఇంకెవరికో చుట్టమై
బాధ్యులకు కాపలా కాస్తుంది

ఓటునోటు రాజకీయాలకు కొదువలేదు
బేటి పడావ్ బేటి బడావ్ అంటూనే
బేటిని నిర్లజ్జగా లూటీ చేస్తుంటారు
మేరా భారత్ మహాన్ వెలుగుతోంది

## హరీష్ రావుకు హైకోర్టులో ఊరట..
## జిల్లా సెషన్స్ కోర్టు
## ఆదేశాలు సస్పెండ్



**శాసనసభ / హైదరాబాద్ :** బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ సీఎం కేసీఆర్,మాజీ మంత్రి హరీష్ రావులకు తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్ల కుంగుబాటు కేసులో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కోర్టు ఇచ్చిన నోటీసులను హైకోర్టు సస్పెండ్ చేస్తూ తీర్పును వెలువరించింది. భూపాలపల్లి కోర్టు ఇచ్చిన ఉత్తర్వులు సరిగా లేవంటూ వాటిని సస్పెండ్ చేశారు.

»»4లో

## 42 శాతం రిజర్వేషన్లను
## ఎగవేసే ప్రయత్నం
## చేస్తే ఊరుకోబోము



**శాసనసభ / హైదరాబాద్ :** కామారెడ్డి డిక్లరేషన్ పేరిట బిసిలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరిస్తోందని, హామీల అమలు కోసం పోరాటం చేస్తామని బిఆర్ఎస్ ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా బిసిలకు ఒక్క హామీ కూడా అమలు చేయకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పనను ఎగవేసే ప్రయత్నం చేస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర నాయకులు,విశ్వకర్మ కుల సంఘాల నాయకులు మంగళవారం నాడు ఎంఎల్‌సి కవితను తన నివాసంలో కలిశారు. తమకు ఇచ్చిన హామీల అమలు కోసం ప్రభుత్వంపై ఒత్తిడి చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్‌సి కవిత మాట్లాడుతూ. బిసిల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమని అన్నారు.

## 17 మంది బాలలకు ప్రధాన మంత్రి,
## రాష్ట్రీయ పురస్కారాల ప్రదానం



**ఢిల్లీ / శాసనసభ :** రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గురువారం (డిసెంబర్ 26) 14 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు చెందిన 17 మంది బాలలకు ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కారాలను ప్రదానం చేయనున్నారు.

మిగతా »»4లో

# బయటికి వెళ్లిన బాలుడు తిరిగి రాలేదని ఫిర్యాదు



ఆదిభట్ల, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 24 : ఇంట్లో చెప్పకుండా బాలుడు బయటికి వెళ్లి తిరిగి రాని సంఘటన ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఆదిభట్ల సీఐ రాఘవేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మధ్యప్రదేశ్ నుండి హైదరాబాదుకు బ్రతుకుతెరువు కోసం వచ్చి కొంగరకలాన్ గ్రామంలోని ఆర్ ఐ ఏ వెంచర్ లో గృహ నిర్మాణంలో కూలి పనులు చేసుకుంటూ అదే లేబర్ షెడ్డులో నివాసం ఉంటున్నారు.వీరికి ఆయుష్ అనే కొడుకు వయసు 14. ఉన్నాడు.అయితే బాబు వాళ్ల తల్లిదండ్రులు ఇంట్లో లేనప్పుడు ఆయుష్ ఇంట్లో ఎవరికి చెప్పకుండా బయటకు వెల్లాడు గతంలో కూడా ఆ బాబు ఇంట్లో నుంచి బయటకు వెళ్లి తిరిగి వచ్చేవాడు కానీ తేదీ 19. 12. 20 24 నాడు ఇంట్లో నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. కనున వాళ్ళ తల్లిదండ్రులు కంగారుపడి ఎంత వెతికినా ఆచూకీ లభించలేదని, ఆదిభట్ల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని విచారణ చేస్తున్నామని ఇన్స్పెక్టర్ రాఘవేందర్ రెడ్డి తెలిపారు.

# సహకార సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



తుర్కయంజాల్,శాసనసభ : తుర్కయంజాల్ రైతు సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన2025 నూతన సంవత్సర క్యాలెండర్ మంగళవారం టెస్కాబ్ వైస్ చైర్మన్, డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య , పాలకవర్గం సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రైతులకు మెరుగైన సేవలు అందించడమే సహకార సంఘాల లక్ష్య అన్నారు. సహకార సంఘాల సేవలను రైతులు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు వంగేటి లక్ష్మా రెడ్డి, తుర్కయంజాల్ రైతు సేవా సహకార సంఘం డైరెక్టర్ లు సామ సంజీవరెడ్డి, కృష్ణా రెడ్డి, లక్ష్మమ్మ, కార్యదర్శి రాం దాస్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మూలమలుపు వద్ద ఆగి ఉన్న లారీని ఢీ కొట్టిన ఆటో

**- ఆటో డ్రైవర్ అక్కడికక్కడే మృతి మహిళకు తీవ్ర గాయాలు ఆసుపత్రికి తరలింపు.**



చింతపల్లి,శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 24 : హైదరాబాద్ ప్రధాన రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆటో డ్రైవర్ అక్కడికక్కడే మృతిచెందగా అతని భార్యకు తీవ్ర గాయాలైన సంఘటన చింతపల్లి మండలంలో సోమవారం అర్ధరాత్రి తర్వాత చోటుచేసుకుంది. చింతపల్లి పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం నేరడుగొమ్ము మండలం దాసర్లపల్లి గ్రామానికి చెందిన బాణావత్ జాను 45 సంవత్సరాలు అతని భార్య బాణావత్ మంగి 40 సంవత్సరాలు భార్యాభర్తలు ఇరువురు కలిసి సోమవారం రాత్రి 23 రాత్రి TSO5UF 7151 నెంబర్ గల ఆటోలో దాసర్లపల్లి గ్రామం నుండి హైదరాబాద్ కు వెళుతుండగా సోమవారం సోమవారం అర్ధరాత్రి తర్వాత తెల్లవారితే మంగళవారం నాడు మార్గమధ్యలో చింతపల్లి మండలం నసర్లపల్లి గ్రామ శివారులో కెవిఎస్ స్పిన్నింగ్ మిల్ సమీపంలో హైవే రోడ్డుపైన Ap16TE4989 నెంబర్ గల రోడ్డుపై ఎలాంటి ఇండికేటర్స్ లేకుండా అజాగ్రత్తగా నడిరోడ్డుపై నిలిపి ఉన్న లారీని మూల మలుపు వద్ద వెనక నుండి హైదరాబాద్ వెళుతున్న ఆటో బలంగా ఢీ కొట్టింది. దీంతో ఆటోలో ప్రయాణిస్తున్న ఆటో డ్రైవర్ బాణావత్ జానుకు తలకు బలమైన గాయాలు కావడంతో బాణావత్ జాను(45) అక్కడికక్కడే మృతి చెందాడు. బాణావత్ జాను భార్య మంగికి ఎడమ చేయి విరిగింది. కళ్ళలో నుండి రక్తం వస్తూ తలకు తీవ్ర గాయాలు కావడంతో ఆమెను చికిత్స నిమిత్తం సికింద్రాబాద్ లోని గాంధీ ఆసుపత్రికి తరలించారు. బాణావత్ జాను కుమారుడు బాణావత్ గణేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ బి.యాదయ్య పేర్కొన్నారు.

# జర్నలిస్టు శ్రీనివాస్ రెడ్డిని ఫోన్ లో పరామర్శించిన మాజీ మంత్రి హరీష్ రావు

జహీరాబాద్, శాసన సభ న్యూస్ డిసెంబర్ 24 : జహీరాబాద్ నియోజకవర్గ సీనియర్ జర్నలిస్టు ఎర్బల్ శ్రీనివాస్ రెడ్డిని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత టి.హరీష్ రావు ఫోన్లో పరామర్శించారు. ఇటీవల శ్రీనివాస్ రెడ్డి తల్లి సత్యమ్మ అనారోగ్యంతో హైదరాబాద్ లోని ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి హరీష్ రావు కోహీర్ లో ఉన్న శ్రీనివాస్ రెడ్డిని ఫోన్లో పరామర్శించారు. తల్లి మృతికి సంతాపం ప్రకటించి సానుభూతి తెలిపారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపీ మనో ధైర్యం నింపారు.

# అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షాను పదవి నుండి తొలగించాలి

**- కొంగరకలాన్ లో అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం,పూలమాలలు.**

**- కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి అమిత్ షా పై వినతిపత్రం అందజేత.**





ఆదిభట్ల, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 24 : ఏఐ సి సి ఇచ్చిన పిలుపు మేరకు టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నరసింహ్మారెడ్డి ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ పై కేంద్ర హెూమ్ శాఖ మంత్రి అమిత్ షా అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ అమిత్ షాను తక్షణమే మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలని కోరుతూ మంగళవారం ఉదయం కొంగర కలాన్ డా. బి .ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి వినతిపత్రం అందచేసి అనంతరం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డికి వినతిపత్రం అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎమ్మెల్యేలు కసిరెడ్డి నారాయణ రెడ్డి , వీర్లపల్లి శంకర్ తో పాటు మాజీ మంత్రి కోండ్రు పుష్పలీల, రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్లు మల్ రెడ్డి రాం రెడ్డి , జేరిపేటి . జైపాల్ , మాజీ జడ్పీ చైర్మన్ తీగల అనిత రెడ్డి , గడ్డి అన్నారం మార్కెట్ చైర్మన్ చిలుక మధుసుధన్ రెడ్డి,ఇబ్రహీంపట్నం నియోజకవర్గము కాంగ్రెస్ పార్టీ నాయకులూ మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి, ఇబ్రహీంపట్నం



వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గురునాథ్ రెడ్డి, ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి , ఇబ్రహీంపట్నం మాజీ జడ్పీటీసీ మహిపాల్, సీనియర్ నాయకులూ ఈసీ శేఖర్ గౌడ్ ( మామ ),జిల్లా మహిళా అధ్యక్షురాలు జయమ్మ , జడల రవీందర్ రెడ్డి, కొత్త కురుమ మంగమ్మ, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్ జిల్లాలోని తదితర నియోజకవర్గాల ...మార్కెట్ చైర్మన్లు, వైస్ చైర్మన్ లు,మునిసిపల్ చైర్మన్ల,కౌన్సిలర్లు, మాజీ జెడ్పిటిసిలు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా నియోజకవర్గాల మండల నాయకులు అనుబంధ సంఘాల శ్రేణులు పెద్ద ఎత్తున కార్యక్రమములో పాల్గొనడం జరిగింది .

# గాంధీజీలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

**- అలరించిన సెమీ క్రిస్మస్ వేడుకలు**

**- కరుణామయుడు ఏసుక్రీస్తు**

**- ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు...**

చందూర్ డిసెంబర్ 24 (శాసనసభ న్యూస్) : కరుణామయుడు ఏసుక్రీస్తు అని ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు అన్నారు. చండూరు మున్సిపాలిటీ కేంద్రంలోని గాంధీజీ విద్యాసంస్థలలో మంగళవారం నాడు సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. శాంతా క్లాజ్ వేషధారణలో ఉన్న విద్యార్థులు కేక్ కట్ చేసి చాక్లెట్లను విద్యార్థులకు పంచారు. ఈ సందర్భంగా డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ ఏసుక్రీస్తు జన్మ వృత్తాంతాన్ని విద్యార్థులకు వివరించారు. దేవుని స్మరిస్తూ, ప్రేమను పంచడం ద్వారా శాంతి, సోదర భావం పెంపొందుతుందన్నారు. ఏసుక్రీస్తు చూపిన శాంతి మార్గాన్ని మానవాళి అనుసరించాలని, ఇతరుల పట్ల ప్రేమ, దయ, కరుణ, సామరస్య విలువలు కలిగి ఉండాలన్నారు. క్రిస్మస్ తాత వేషధారణలో వున్న విద్యార్థులు అందరినీ ఆకట్టుకున్నారు.









క్రిస్మస్ పండుగను క్రైస్తవ సోదరులంతా సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపల్స్ సత్యనారాయణమూర్తి, పులిపాటి రాధిక, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఐడిఎంటి కాలనీ లో ప్రజల నీటి కష్టాలు తీర్చిన మున్సిపల్ కమిషనర్



జహీరాబాద్, శాసన సభన్యూస్ డిసెంబర్ 24 : సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మున్సిపల్ పరిధిలోని ఐ డి ఎస్ ఎం టి కాలనీ లో ప్రజలు మంచి నీటికి తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఐ డి ఎస్ ఎం టి కాలనీ లో గత 15 సంవత్సరాల క్రితం అధికారులు బోర్ వేసి వదిలేశారు. ఆ బోర్ కాస్త నిరూపయోగంగా ఉండటం తో కాలనీ వాసులు నాలుగు నెలల క్రితం నిరూపయోగంగా వున్న పాత బోర్ లో రి బోర్ వేసి కాలనీ ప్రజల నీటి కొరతను తీర్చమని గతం లో కాలనీ ప్రజలు మున్సిపల్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. కాలనీ ప్రజల కోరిక మేరకు మున్సిపల్ కమిషనర్ మంగళవారం ఐ డి ఎస్ ఎం టి కాలనీ లో రి బోర్ వేయించారు. అందులో పుష్కలంగా నీరు ఉండటంతో కాలనీ వాసులు సంతోషం వ్యక్తం చేశారు.



పాత బోర్ లో రి బోర్ వేయించిన మున్సిపల్ కమిషనర్ కు కాలనీ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. రి బోర్ లో మోటర్ బిగించి కాలనీ ప్రజల నీటి కష్టాలు తీర్చాలని కాలనీ ప్రజలు కోరుతున్నారు. ఈ కార్యక్రమం లో ఎం డి.జబార్, అంజయ్య, సత్యమ్మ, స్వార్పరాజ్, అబ్దుల్ రజాక్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# గట్టుపాల్ లో జిల్లా స్థాయి బాల్ బ్యాడ్మింటన్ క్రీడలు ప్రముఖులకు ఆహ్వానం









చందూర్ డిసెంబర్ 24 (శాసనసభ న్యూస్) : లైట్ అండ్ లైఫ్ యూత్ అసోసియేషన్ వారు స్వామి వివేకానంద జయంతి సందర్భంగా 12 జనవరి 2025 జిల్లా స్థాయి బాల్ బాడ్మింటన్ క్రీడలు నిర్వహణ ప్రత్యేక అతిథి కుంభం నర్సిరెడ్డి ( డి వై ఎస్ ఓ )& వి వెంకటరమణ ( టీజీ బాల్ బాడ్మింటన్ ప్రధాన కార్యదర్శి ), ఘట్టుప్పల్ పురప్రముఖలను ఆహ్వానించిన యూత్ అధ్యక్షులు దోర్నాల వినయ్ కుమార్, సభ్యులు బి సుభాష్, యి విజయకుమార్, పి మల్లేష్, డి కుమారస్వామి, టి తిరుమలేష్, కె రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# లెప్రసీ బాధితులతో క్రిస్మస్ జరుపు కోవడం నాకు దేవుడిచ్చిన వరం

- హైకోర్టు అడ్వకేట్ బెంజిమెన్ రాజు.



**జహీరాబాద్, శాసన సభ న్యూస్ డిసెంబర్ 24 :** జహీరాబాద్ పట్టణంలో మంగళవారం నాడు హైకోర్టు అడ్వకేట్ బెంజిమెన్ రాజు, ఆయన స్నేహితులు కలిసి క్రిస్మస్ సందర్భంగా లెప్రసీ బాధితులకు ఆహార పొట్లాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బెంజిమెన్ రాజు మాట్లాడుతూ లెప్రసీ బాధితులకు చికెన్ బిర్యానీ ప్యాకెట్లను పంపిణీ చేసారు. లెప్రసీ బాధితులతో క్రిస్మస్ జరుపుకోవాలని నాకు దేవుని వరంగా భావించానన్నారు. ఈ కార్యక్రమంలో జాన్సన్ వెంకట్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు మెదక్ జిల్లాలో ప్రముఖుల పర్యటన.. షెడ్యూల్ ఇదే



**శాసనసభ / హైదరాబాద్ :** మెదక్ జిల్లాలో నేడు (బుధవారం) పలువురు ప్రముఖులు పర్యటించనున్నారు. అందుకోసం అధికారులు ఏర్పాట్లలో బిజీ బిజీగా ఉన్నారు. నేడు వేర్వేరు కార్యక్రమాల్లో ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌కడ్, తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, సీఎం రేవంత్ రెడ్డి పాల్గొననున్నారు. ఈ క్రమంలో.. భారీ బందోబస్తు కోసం ఇతర జిల్లాల నుంచి పోలీసు బలగాలను రప్పిస్తున్నారు అధికారులు. తునికి కృషి విజ్ఞాన కేంద్రంలో సేంద్రీయ పంటలు పండిస్తున్న 500 మంది రైతులతో ఉపరాష్ట్రపతి, గవర్నర్ ముఖాముఖి కార్యక్రమం నిర్వహించనున్నారు. ఇప్పటికే హెలికాప్టర్‌తో ట్రయల్ రన్ నిర్వహించారు అధికారులు. అలాగే.. ఉపరాష్ట్రపతి పాల్గొనే సభా ప్రాంగణాన్ని కేంద్ర బలగాలు తమ ఆధీనంలోకి తీసుకున్నారు. మరోవైపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా నేడు మెదక్ జిల్లాలో పర్యటించనున్నారు. అందుకోసం.. ఏడు పాయల ఆలయం వద్ద సీఎం రాక కోసం హెలిప్యాడ్ సిద్ధం చేశారు అధికారులు. నేడు ఏడు పాయల అమ్మవారిని దర్శించుకుంటారు. అనంతరం.. పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనల్లో పాల్గొంటారు. మెదక్ చర్చిలో క్రిస్మస్ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేయనున్నారు సీఎం రేవంత్ రెడ్డి.

# శ్రీతేజను పరామర్శించిన డీకే అరుణ



**శాసనసభ / హైదరాబాద్ :** సంధ్య థియేటర్ ఘటనలో తీవ్రంగా గాయపడిన శ్రీతేజను బీజేపీ ఎంపీ డీకే. అరుణ పరామర్శించారు. కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలుడి ఆరోగ్య పరిస్థితిని వైద్యుల నుంచి తెలుసుకుని, బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ, ఈ ఘటన దురదృష్టకరమని, ఒకరి మరణం, మరొకరి తీవ్ర గాయపడడం బాధకరమని పేర్కొన్నారు. ఇలాంటి ఘటనలను అందరూ ఖండించాల్సిన అవసరం ఉందని, సినీ పరిశ్రమ, రాష్ట్ర ప్రభుత్వం బాధిత కుటుంబానికి మద్దతుగా నిలవాలని కోరారు. అయితే, ఈ ఘటనను కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయం చేయడం సరికాదని పేర్కొన్నారు. హీరో అల్లు అర్జున్ కుటుంబాన్ని సీఎం రేవంత్ రెడ్డి వేధించడం వెనుక వేరే మతలబు ఉండొచ్చని, అది త్వరలో బయటపడుతుందని అన్నారు. రేవంత్ రెడ్డి ఏం చేసినా దానికి కారణం ఉంటుందని, ఢిల్లీకి సూట్ కేసులు పంపించడంలో ఎక్కడో తప్పు జరిగిందని, అందుకే అల్లు అర్జున్‌ను లక్ష్యంగా చేసుకున్నట్లు ఉందని వ్యాఖ్యానించారు. రాష్ట్ర ప్రభుత్వం బాధిత కుటుంబానికి మద్దతుగా నిలవాలని కోరారు. అయితే, ఈ ఘటనను కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయం చేయడం సరికాదని పేర్కొన్నారు. హీరో అల్లు అర్జున్ కుటుంబాన్ని సీఎం రేవంత్ రెడ్డి వేధించడం వెనుక వేరే మతలబు ఉండొచ్చని, అది త్వరలో బయటపడుతుందని అన్నారు. రేవంత్ రెడ్డి ఏం చేసినా దానికి కారణం ఉంటుందని, ఢిల్లీకి సూట్ కేసులు పంపించడంలో ఎక్కడో తప్పు జరిగిందని, అందుకే అల్లు అర్జున్‌ను లక్ష్యంగా చేసుకున్నట్లు ఉందని వ్యాఖ్యానించారు. సంఘటనపై అసెంబ్లీలో చర్చించిన తీరును ఆమె విమర్శించారు. అసలు సమస్యలపై దృష్టి పెట్టకుండా దారితప్పించిన రాజకీయాలు చేయడం సరికాదని అన్నారు. అల్లు అర్జున్ ఇంటిపై దాడి చేయడం గర్హితమని, దాడికి పాల్పడిన వారు రేవంత్ రెడ్డి నియోజకవర్గానికి చెందినవారేనని పేర్కొన్నారు. ఈ ఘటన వెనుక బలమైన కారణం ఉండొచ్చని అనుమానం వ్యక్తం చేశారు. బాధితులకు ప్రభుత్వ మద్దతు అవసరమని, రాజకీయ లబ్ధి కోసం చిల్లర రాజకీయాలు చేయవద్దని హితవు పలికారు. పుష్ప సినిమాపై మంత్రి సీతక్క చేసిన వ్యాఖ్యలను డీకే. అరుణ ఖండించారు. గతంలోనూ పోలీసులను హీరోలుగా చూపే సినిమాలు వచ్చిన మాట నిజమేనని, అలాంటి విషయాలను మరవద్దని సూచించారు.

# కృష్ణవేణిలో ఘనంగా నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకలు





**చండూర్ డిసెంబర్ 24 (శాసనసభ న్యూస్):** చండూర్ మున్సిపాలిటీ పరిధిలోని కృష్ణవేణి టాలెంట్ పాఠశాల లో మంగళవారం రోజు సేమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కృష్ణవేణి పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ మిల్కీ రాజు మాట్లాడుతూ యేసు (క్రీ.పూ. 0 నుండి క్రీ. శ. 26-36 వరకు) అనగా రక్షణకుడు అని అర్థం. నజరేయుడైన యేసుగా కూడా పిలువబడే ఈయన పేరిట అంతియొకయలో యేసు క్రీస్తు వారి శిష్యులకు క్రైస్తవులు అనే పేరు పెట్టారు. ఈయన యేసు క్రీస్తు గా కూడా వ్యవహరించబతాడని అన్నారు. యేసు జీవిత చరిత్ర నాలుగు సువార్తల్లో ఉందిగాని , యేసు పుట్టిన తేదీలేదు. పశ్చిమ దేశములోని క్రైస్తవులు అంతా క్రీస్తు జన్మదినం పండుగగా క్రిస్తమస్ను డిసెంబర్ 25వ తేదీన ఆనవాయితీగా జరుపుకుంటారని, రోమా క్రైస్తవులు సుమారు సా.శ.330 నుండి అలా జరుపుకొంటున్నారు అని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెన్స్ జి చంద్రశేఖర్, ప్రిన్సిపాల్ ఎస్ కె మహబూబ్ అలీ, ఇన్చార్జి స్వప్న,అకౌంటెంట్ సరిత,ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు,విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డికి బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి బహిరంగ లేఖ..



**శాసనసభ / హైదరాబాద్:** సీఎం రేవంత్ రెడ్డికి బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి బహిరంగ లేఖ రాశారు. తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖలో పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు తమ ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలని..గత సంవత్సరం ఆగష్టు సెప్టెంబర్ నెలలో సమ్మెకు దిగారు. అప్పటి టీపీసీసీ అధ్యక్షులు, ప్రస్తుత ముఖ్యమంత్రిగా ఉన్న తమరు వారికి సంఘీభావం తెలిపి.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే వారి ఉద్యోగాలు రెగ్యులరైజ్ చేస్తామని హామీ ఇచ్చారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం గడుస్తున్నా వారి సమస్యలను అటకెక్కించారని లేఖలో ప్రస్తావించారు. ఎన్నికలకు ముందు అలవికాని ఎన్నో హామీలిచ్చి ఇప్పుడు గద్దెనెక్కి ప్రజలను మోసం చేస్తున్నారు. ఎన్నికల్లో 420 హామీలు ఇచ్చి ఏ ఒక్క హామీని కూడా పూర్తిగా నెరవేర్చక పోవడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం. ఏ ఒక్క హామీని సరిగా నెరవేర్చకపోగా ప్రజా పాలన విజయోత్సవాల పేరిట, ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేశారని మహేశ్వర్ రెడ్డి లేఖలో పేర్కొన్నారు.

విద్యాశాఖలో పని చేస్తున్న SSA సమగ్ర శిక్ష ఉద్యోగుల డిమాండ్లు:

1. సమగ్ర శిక్షా ఉద్యోగులందరినీ విద్యాశాఖలో విలీనం చేసి రెగ్యులరైజ్ చేయాలి.
2. అప్పటివరకు తక్షణమే ఉద్యోగ భద్రతతో కూడిన పే స్కేల్ ఇవ్వాలి.
3. ప్రతీ ఉద్యోగికి జీవిత భీమా 10 లక్షలు , ఆరోగ్య భీమా 10 లక్షల సౌకర్యం కల్పించాలి.
4. SSA ఉద్యోగులు పదవి విరమణ చేస్తున్న వారికి మరియు చేసిన వారికి బెనిఫిట్స్ కింద రూ.25 లక్షలు ఇవ్వాలి.
5. ప్రభుత్వ మరియు విద్యాశాఖ నియామకాలలో వెయిటేజ్ కల్పించాలి.
6. సమగ్రశిక్ష ఉద్యోగులందరికీ రీ ఎంగేజ్ విధానాన్ని తీసివేయాలి.

సమగ్ర శిక్షా ఉద్యోగుల పై న్యాయమైన డిమాండ్లను తక్షణమే అమలు చేయాల్సిందిగా డిమాండ్ చేస్తున్నామని మహేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. లేని ఎడల భారతీయ జనతా పార్టీ శాసన సభ పక్ష తరపున సమగ్ర శిక్ష ఉద్యోగుల దీక్షకు మద్దతుగా నిలబడి రాబోవు రోజుల్లో నిరసన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.

# టాలీవుడ్‌పై ఇది సీఎం గారి మాట- రంగంలో దిగిన దిల్ రాజు

**శాసనసభ / హైదరాబాద్ :** అల్లు అర్జున్ అరెస్ట్ నటించిన పుష్ప 2 సినిమా ప్రీమియర్ షో సందర్భంగా ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లోని సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట చోటు చేసుకున్న ఘటనలో తీవ్రంగా గాయపడ్డ తొమ్మిదేళ్ల బాలుడు శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితిలో ఎలాంటి మార్పు ఉండట్లేదు.

**ఆరోగ్యం ఇంకా విషమంగానే ఉంది.**

**కిమ్స్‌లో చికిత్స**

సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనలో దిల్‌సుఖ్‌నగర్‌కు చెందిన రేవతి అనే మహిళ మృతి చెందిన విషయం తెలిసిందే. తొమ్మిది సంవత్సరాల వయస్సున్న ఆమె కుమారుడు తీవ్రంగా గాయపడ్డాడు. కిమ్స్ ఆసుపత్రి పీడియాట్రిక్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌లో చికిత్స పొందుతున్నాడు.

**దిల్ రాజు పరామర్శ..**

తాజాగా శ్రీతేజ్‌ను ప్రముఖ నిర్మాత, తెలంగాణ ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ దిల్ రాజు పరామర్శించారు. తండ్రి భాస్కర్‌తో మాట్లాడారు. డాక్టర్లను కలిశారు. వారితో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. హెల్త్ రిపోర్టుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య వివరాలు, అందుతున్న వైద్య చికిత్స గురించి ఆరా తీశారు.

**అమెరికా నుంచి..**

మొన్నటి వరకు దిల్ రాజు అమెరికా పర్యటనలో ఉన్నారు. ఆయన నిర్మించిన గేమ్ ఛేంజర్ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా అమెరికాలో నిర్వహించిన ఈవెంట్‌లో హీరో రామ్ చరణ్, దర్శకుడు శంకర్, ఇతర టెక్నీషియన్లతో కలిసి పాల్గొన్నారు. సోమవారం రాత్రి హైదరాబాద్‌కు తిరిగివచ్చారు.



**అన్ని సర్దుకుంటాయి..**

కొద్దిసేపటి కిందటే కిమ్స్‌కు వెళ్లారు. శ్రీతేజ్‌ను పరామర్శించారు. అనంతరం అక్కడే విలేకరులతో మాట్లాడారు దిల్ రాజు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అపాయింట్‌మెంట్ అడిగామని, ఒకట్రెండు రోజుల్లో ఆయనను కలుస్తామని అన్నారు. చిత్ర పరిశ్రమ తరఫున పెద్దలందరూ కలిసి వెళ్తామని చెప్పారు. అనంతరం అల్లు అర్జున్‌ను కూడా కలుస్తానని మధ్యేమార్గాన్ని కనుగొంటామని పేర్కొన్నారు.

**బాధిత కుటుంబాన్ని ఆదుకోవడంపై..**


ప్రస్తుతం శ్రీతేజ్ తండ్రి భాస్కర్‌ను ఎలా ఆదుకోవాలనే విషయాన్ని పరిష్కరించాల్సి ఉందని, అన్ని విధాలుగా ఆదుకుంటామని, తానే దగ్గరుండి దీన్ని లీడ్ చేస్తానని చెప్పారు. బాధితుడి కుటుంబాన్ని ఆదుకోవడానికే అధిక ప్రాధాన్యత ఇస్తామని, రేవంత్ రెడ్డి సైతం ఇదే విషయాన్ని తనతో చెప్పారని దిల్ రాజు వివరించారు. టాలీవుడ్ మొత్తం భాస్కర్‌కు అండగా ఉంటుందని అన్నారు. ఇచ్చారని, చర్చలు- సంప్రదింపులతో పరిష్కారాన్ని కనుగొంటామని దిల్ రాజు అన్నారు. ఆ కుటుంబ బాధ్యతను తీసుకుంటున్నానని, శ్రీతేజ్ త్వరగా రికవరీ అవుతారని పేర్కొన్నారు.

# నైతిక విలువలకు ప్రాధాన్యత ఇచ్చిన వ్యక్తి వాజ్ పేయి..



**శాసనసభ / హైదరాబాద్ :** ABV ఫౌండేషన్ ఆధ్వర్యంలో అటల్ బిహారీ వాజ్‌పేయి స్మారకోపన్యాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజ్యసభ ఎంపి సభ్యులు సుధాన్షు త్రివేది హాజరయ్యారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, ఎంపీ రఘునందన్ రావు, విద్యాసాగర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. వాజ్ పేయి స్ఫూర్తితో ఈ దేశ యువత ముందుకు సాగాల్సిన అవసరం ఉందని తెలిపారు. వాజ్ పేయి హైదరాబాద్‌కు వచ్చి వెళ్లే వరకు బాగోగులు చూసుకునే అదృష్టం తనకు దక్కిందని అన్నారు. వాజ్ పేయిని చాలా దగ్గర నుంచి చూశానని కిషన్ రెడ్డి చెప్పారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలకు వాజ్ పేయి వచ్చారు.. వాజ్ పేయి ప్రధానిగా ఉన్నప్పుడు యువ మోర్చా జాతీయ అధ్యక్షుడుగా ఉన్నానని కిషన్ రెడ్డి చెప్పారు. యువ మోర్చా జాతీయ అధ్యక్షుడిగా ప్రధాని వాజ్ పేయ్‌ని అనేకసార్లు కలిశానని పేర్కొన్నారు. వాజ్ పేయి ఉపన్యాసం కవితాత్మకంగా ఉండేదని తెలిపారు. నైతిక విలువలకు ప్రాధాన్యత ఇచ్చిన వ్యక్తి వాజ్ పేయి అని కిషన్ రెడ్డి తెలిపారు. నైతిక విలువలకు కట్టుబడిన వాజ్ పేయి ఒక్క ఓటుతో ప్రధాని పదవిని కోల్పోయారు.. అజాత శత్రువు అటల్ బిహారీ వాజ్ పేయి అన్నారు. వాజ్ పేయి ప్రధానిగా ఉన్నప్పుడు గ్రామాలకు రోడ్డు కనెక్టివిటీ పెరిగిందని కిషన్ రెడ్డి చెప్పారు. వాజ్ పేయి జాతీయ రహదారుల రూపకల్పన చేశారు.. వాజ్ పేయ్ స్ఫూర్తితో అమెరికా రోడ్లను తలదన్నేలా మోడీ అభివృద్ధి చేశారని కిషన్ రెడ్డి తెలిపారు. చిన్న రాష్ట్రాల ద్వారా వేగవంతమైన అభివృద్ధి జరుగుతుందని విశ్వసించారు.. అందరి ఆమోదయోగ్యంతో మూడు రాష్ట్రాలను ఏర్పాటు చేశారన్నారు. వాజ్ పేయి ఏర్పాటు చేసిన మూడు రాష్ట్రాల స్ఫూర్తితోనే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని కిషన్ రెడ్డి అన్నారు. ఢిల్లీ నుంచి లాహోర్ వరకు బస్సులో ప్రయాణించిన ఏకైక ప్రధాని వాజ్ పేయి అని.. తన జీవితాన్ని జాతీయ భావ సిద్ధాంతానికి అంకితం చేశారని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు.

# క్రిస్టియన్ సోదరులు, సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు..




**శాసనసభ / హైదరాబాద్:** క్రిస్మస్ పర్వదినం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రిస్టియన్ సోదరులకు, సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు. ఏసుక్రీస్తు బోధనలు ఇప్పటికీ..ఎప్పటికీ ప్రపంచంలోని మానవాళికి మార్గదర్శకమని అన్నారు. అన్ని మతాల సారాంశం మానవత్వమేనని ఆయన ఎంచుకున్న మార్గం అందరికీ దిక్సూచిగా నిలుస్తోందన్నారు. ఇతరుల పట్ల ప్రేమ, సహనం, శాంతి, సేవాభావం వంటి గొప్ప గుణాలను ఆచరించాలని.. శాంతి దూత ఇచ్చిన సందేశం మనందరికీ ఆదర్శంగా నిలుస్తుందని ముఖ్యమంత్రి అన్నారు. ఏసు ప్రభువు బోధనలను అనుసరించి అన్ని మతాల సంక్షేమం, అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని తెలిపారు. క్రిస్టియన్ మైనారిటీల సర్వతోముఖాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంటుందన్నారు. క్రిస్టియన్ సోదరులు సంతోషముతో, ఆనందోత్సహాలతో క్రిస్మస్ ను జరుపుకోవాలని, క్రీస్తు అనుసరించిన మార్గాన్ని అనుసరించి సమాజ అభివృద్ధికై అందరు పాటుపడాలని అన్నారు. రాష్ట్రమంతటా క్రిస్మస్ వేడుకలను ఆనందంగా జరుపుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు.

# శ్రీ తేజ హెల్త్ బులిటెన్.. కళ్లు తెరుస్తున్నాడు..



**శాసనసభ / హైదరాబాద్ :** డిసెంబర్ 4న పుష్ప 2 (ది రూల్) ప్రీమియర్ షో సందర్భంగా సంధ్య 70 ఎంఎం థియేటర్‌లో జరిగిన తొక్కిసలాటలో తీవ్రంగా గాయపడిన 13 ఏళ్ల శ్రీతేజ్ సికింద్రాబాద్‌లోని కిమ్స్ కడిల్స్‌లో చికిత్స పొందుతున్నాడు. మంగళవారం సాయంత్రం, ఆసుపత్రి అధికారులు శ్రీతేజ్ ఆరోగ్యం గురించి తాజా బులెటిన్‌ను విడుదల చేశారు. వెంటిలేటర్ సహాయం లేకుండా ఊపిరి పీల్చు కోగులుగుతున్నాడని వైద్యులు వెల్లడించారు. అప్పుడప్పుడు శ్రీతేజ కళ్ళు తెర్వగలుతున్నాడని, కానీ ఐ కాంటాక్ట్ చెయ్యలేకపోతున్నాడని వైద్యులు వెల్లడించారు. కుటుంబ సభ్యులను గుర్తుపట్టడం లాంటివి చెయ్యడం లేదని వారు పేర్కొన్నారు. సైగలను గమనిస్తున్నాడు. కానీ మాటలను అర్థం చేసుకోలేక పోతున్నాడన్నారు. ఫుడ్ నీ ట్యూబ్ ద్వారా తీసుకుంటున్నాడని వైద్యులు వెల్లడించారు. ఇదిలా ఉంటే.. ఈ తొక్కిసలాట ఘటనలో శ్రీతేజ తల్లి రేవతి మృతి చెందిన విషయం తెలిసిందే. అయితే.. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ కేసులో A1 నుంచి A18 వరకు నిందితుల జాబితాను కూడా వెల్లడించారు. తాజాగా దిల్ రాజు కూడా శ్రీతేజ పరామర్శించారు. కుటుంబానికి అండగా ఉంటామని, సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు దిల్ రాజు.

# ఛత్తీస్‌గఢ్‌లో తెలంగాణకు చెందిన మావోయిస్టు అగ్రనేత అరెస్ట్



శాసనసభ / హైదరాబాద్ : తెలంగాణలోని బీర్‌పూర్ గ్రామానికి చెందిన సీనియర్ నక్సలైట్ నాయకుడు, ప్రభాకర్‌గా ప్రసిద్ధి చెందిన బల్మూరి నారాయణరావును ఛత్తీస్‌గఢ్ పోలీసులు అరెస్టు చేశారు.నారాయణరావు నాలుగు దశాబ్దాలుగా అండర్‌గ్రౌండ్‌గా ఉన్నారు , సీపీఐ (మావోయిస్ట్) ప్రధాన కార్యదర్శిగా ఉన్న మరో అగ్ర నక్సల్ నాయకుడు ముప్పాల లక్ష్మణరావుకు దగ్గరి బంధువు. లక్ష్మణరావు కూడా బీర్‌పూర్ గ్రామానికి చెందినవాడు.అరెస్టయిన మావోయిస్టు నాయకుడు మావోయిస్టు పార్టీకి చెందిన మొబైల్ పొలిటికల్ స్కూల్ (మోపోస్) ఇన్‌ఛార్జ్‌గా ఉన్నాడు, యువకులలో మావోయిస్టు భావజాలాన్ని ప్రబోధించడానికి చేసిన కృషికి పేరుగాంచాడు. అతను దండకారణ్య స్పెషల్ కమిటీ (DKSZC)లో కూడా పనిచేశాడు.ప్రభాకర్ 1984లో అప్పటి సిపిఐ-ఎంఎల్ పీపుల్స్ వార్ (పిడబ్ల్యు)లో పార్టీ సభ్యునిగా చేరారు,1984-1994 వరకు అవిభక్త ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నారు. అనంతరం మధ్యప్రదేశ్‌లోని బాలాఘాట్‌కు తరలించారు. తర్వాత నార్త్ బస్తర్, కోయలిబేడ ప్రాంతాలకు పంపి ఆ ప్రాంతంలో 1998 నుంచి 2005 వరకు చురుకుగా పనిచేశారు.2005-2007 వరకు, అతను 2005-2007 వరకు DKSZC సరఫరా బృందం , అర్బన్ నెట్‌వర్క్‌కు నాయకత్వం వహించాడు. ప్రభాకర్ 2007-2008 వరకు మన్పూర్-మొహ్లా ప్రాంతంలో (రాజ్‌నంద్‌గావ్) చురుకుగా మారారు.అతడిపై ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం రూ.25 లక్షల రివార్డు ప్రకటించింది. అతను ఛత్తీస్‌గఢ్, ఒడిశా, బీహార్, జారండ్ , పశ్చిమ బెంగాల్‌తో సహా వివిధ స్టేషన్లలో పనిచేశాడు. అతను CPI (మావోయిస్ట్) యొక్క నార్త్ సబ్-జోనల్ బ్యూరో యొక్క లాజిస్టిక్స్ సరఫరా గొలుసు , మొబైల్ పొలిటికల్ స్కూల్ (MOPOS) బృందంలో కీలక వ్యక్తిగా ఉన్నాడు, "అని ఒక సీనియర్ అధికారి తెలిపారు.

## ఫార్ములా-ఈ కేసు.. అప్రూవర్‌గా అర్వింద్‌కుమార్?



శాసనసభ / హైదరాబాద్ : ఫార్ములా-ఈ రేసింగ్‌కు సంబంధించి నిబంధనలకు విరుద్ధంగా విదేశీ కంపెనీలకు నిధుల విడుదల, అవినీతి కోణాలపై నమోదు చేసిన కేసులో ఏసీబీ దూకుడు పెంచుతోంది. సీనియర్ ఐఏఎస్ అధికారి అర్వింద్‌కుమార్ ఈ కేసులో అప్రూవర్‌గా మారేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిసింది. ఈ మేరకు అధికారవర్గాల్లో జోరుగా చర్చలు సాగుతున్నాయి. ఈ కేసులో తనను అరెస్టు చేయకుండా చూడాలంటూ ఆయన ఢిల్లీ స్థాయిలో ప్రయత్నాలు చేస్తున్నట్లు చెబుతున్నారు. తనకు కావాల్సిన వారి ద్వారా ఆయన ప్రభుత్వంలోని పెద్దలతో రాజీ ప్రయత్నాలు మొదలు పెట్టినట్లు ప్రచారం జరుగుతోంది.

**అర్వింద్‌కుమార్ పాత్ర ఏమిటి?**

ఈ కేసులో అర్వింద్‌కుమార్ పాత్ర ఎక్కువగా ఉన్నట్లు ఇప్పటికే ఏసీబీ గుర్తించింది. క్యాబినెట్ అనుమతి లేకున్నా.. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నప్పుడు నిధులను బదిలీ చేశారనే ఆరోపణలున్నాయి. అంతేకాదు.. విదేశీ కంపెనీలకు నిధులను బదిలీ చేయాలంటే.. రాష్ట్ర ఆర్థిక శాఖ అనుమతి తప్పనిసరి. ఫారెక్స్ చెల్లింపుల(బ్రిటన్ పౌండ్లలో)కు ఆర్‌బీఐ అనుమతి కూడా అవసరం. అయితే.. మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ ముఖ్య కార్యదర్శి హోదాలో అర్వింద్‌కుమార్ తొలుత నిధులను బదిలీ చేసి.. ఆ తర్వాత ఒప్పందాలు చేసుకున్నట్లు ఏసీబీ గుర్తించింది. దీంతో ఏసీబీ తొలుత అర్వింద్‌కుమార్‌ను విచారించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఆయన పాత్రపై బలమైన ఆధారాలను సేకరించిన ఏసీబీ.. ఇప్పటికే ముఖ్యమంత్రికి ఓ నివేదికను అందజేసింది. ఆ తర్వాతే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఆయనకు నోటీసు జారీ చేసి, వివరణ తీసుకున్నారు. ఆ క్రమంలో ఆయన "అప్పటి మంత్రి కేటీఆర్ చెబితనే రూ.55 కోట్లను బదిలీ చేశా" అని వివరణ ఇచ్చుకున్నట్లు సమాచారం. న్యాయ నిపుణులు కూడా ఏ2గా ఉన్న అర్వింద్ అరెస్టు తప్పదని వివరిస్తున్నారు.

**హైకమాండ్ స్థాయిలో..**

ఏసీబీ అరెస్టు నుంచి తప్పించుకోవడానికి అర్వింద్‌కుమార్ తెరవెనక ప్రయత్నాలు ప్రారంభించినట్లు సమాచారం. ఢిల్లీలో కాంగ్రెస్ పెద్దలను కలిసి.. తనను కాపాడాలని అభ్యర్థించినట్లు అధికారవర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ క్రమంలో ఆయన అప్రూవర్‌గా మారడం ఒక్కటే మార్గంగా ఉన్నట్లు తెలుస్తోంది. అయితే.. పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శిగా, హెచ్‌ఎండీఏ కమిషనర్‌గా పనిచేసిన అర్వింద్‌కుమార్ అప్పట్లో ఔటర్ రింగ్ రోడ్డు టెండర్ల వ్యవహారంలో అప్పటి పీసీసీ చీఫ్‌గా ఉన్న రేవంత్‌రెడ్డికి నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే..! ఈ నేపథ్యంలో అర్వింద్‌కు కాంగ్రెస్ హైకమాండ్ అండదండలుంటాయా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

**ఏమిటీ కేసు..?**

ఫార్ములా-ఈ రేస్‌తో హైదరాబాద్‌కు అంతర్జాతీయ బ్రాండింగ్ వస్తుందని గత ప్రభుత్వం విస్తృతంగా ప్రచారం చేసింది. 2023లో తొలిసారి రేస్ నిర్వహించిన ప్రభుత్వం.. 2024లో మరోసారి నిర్వహణకు విదేశీ సంస్థలతో రూ.100 కోట్లతో ఒప్పందం కుదుర్చుకుంది. ఈ క్రమంలో ముందస్తుగా రూ.55 కోట్లను రేస్ నిర్వహణలో నోడల్ ఏజెన్సీగా వ్యవహరించిన మునిసిపల్ శాఖ ద్వారా చెల్లించింది. గత ఏడాది డిసెంబరులో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.. తొలినాళ్లలోనే ఈ వ్యవహారంలో అక్రమాలు జరిగినట్లు గుర్తించింది. దాంతో.. ఫార్ములా-ఈ రేసింగ్‌కు సంబంధించి విదేశీ కంపెనీలతో ఉన్న ఒప్పందాలను రద్దుచేసుకుంది. ఆ తర్వాత ప్రభుత్వ ఆదేశాలతో మునిసిపల్ శాఖ ఈ వ్యవహారంపై ఏసీబీకి ఫిర్యాదు చేయడం.. కేసు నమోదవ్వడం తెలిసిందే..! ఈ కేసులో కేటీఆర్‌ను ఏ1గా చేర్చిన ఏసీబీ.. అంతకు ముందే గవర్నర్ అనుమతి తీసుకుంది. కేటీఆర్ కంటే ముందే.. అర్వింద్‌కుమార్ చుట్టూ ఉచ్చు బిగుస్తుండడంతో.. ఆత్మరక్షణలో పడ్డ ఆయన.. అప్రూవర్‌గా మారేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. అయితే.. అర్వింద్‌ను విచారించి, ఆయన ఇచ్చే వాంగ్మూలం మేరకు కేటీఆర్‌కు నోటీసులు జారీ చేసేదిశలో ఏసీబీ వేగంగా ముందుకు సాగుతున్నట్లు సమాచారం.

# ఈ ఏడాది 70 కోట్ల రూపాయలు సైబర్ నేరగాళ్ల నుంచి బాధితులకు రిఫండ్ చేసి ఇచ్చాం..



శాసనసభ / హైదరాబాద్ : సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ అనువల్ రిపోర్ట్ 2024ను సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి వెల్లడించారు. ఈ సందర్భంగా సీపీ అవినాష్ మహంతి మాట్లాడుతూ..37689 కేసులను ఈ ఏడాది రిజిస్టర్ చేశామని తెలిపారు. మొత్తం రిజిస్టర్ అయిన కేసుల్లో 32 శాతం సైబర్ క్రైమ్ కేసులు నమోదయ్యాయని ఆయన పేర్కొన్నారు. 70 కోట్ల రూపాయలు సైబర్ నేరగాళ్ల నుంచి బాధితులకు రిఫండ్ చేసి ఇచ్చామని సీపీ మహంతి అన్నారు. ఎకనామిక్ అఫెన్స్ కోసం పీఎస్ ఏర్పాటు చేశాం అందులో కేసులు నమోదయ్యాయని, ఎకనామిక్ అఫెన్సెస్ మరింతగా పెరిగే అవకాశం ఉంది.. ఎకనామిక్ అఫెన్స్ పీఎస్‌ను మరింతగా విస్తరిస్తామన్నారు సీపీ అవినాష్ మహంతి. నార్కోటిక్స్ కట్టడికి పని చేస్తున్నాం.. డ్రగ్స్ కేసులు అనేకంగా నమోదయ్యాయి అదేవిధంగా అరెస్టులు కూడా జరిగాయని, ట్రాఫిక్ విషయంలో పబ్లిక్ ను ఇబ్బంది పెట్టేవి.. రోడ్ ప్రమాదాలకు కారణం అయ్యే అంశాలపై దృష్టి పెట్టామన్నారు. ఐటీ ఏరియాలో ట్రాఫిక్ ఇబ్బందులను అధిగమిస్తున్నాం..రోడ్ వైడనింగ్ చేయడం వల్ల ఇబ్బందులు తప్పుతున్నాయన్నారు. సైబరాబాద్ ఏరియాలో అనేక ల్యాండ్ ఇష్యూస్ ఉంటాయి.. ఎక్కడ క్రైమ్ రిలేటెడ్ ఇష్యూ ఉంటే అక్కడ కేసు నమోదు చేస్తున్నామని ఆయన తెలిపారు. అంతేకాకుండా.. 1.50 లక్షల రూపాయల లోపు సైబర్ క్రైమ్ ఉంటే లోకల్ పీఎస్ లోనే ఇన్వెస్టిగేట్ చేస్తారని, జనవరి 1 నుంచి ఇది ప్రారంభం అవుతుందన్నారు. ఇప్పటి వరకు లాస్ కింద 14 వేల కేసులు నమోదు చేశామని, వచ్చే ఏడాది మరింతగా క్రైమ్ తగ్గించడానికి పని చేస్తామన్నారు. జన్వాడ ఫామ్ హౌస్ పార్టీ కేసులో ఇన్వెస్టిగేషన్ కొనసాగుతుందని, జన్వాడ కేసులో బ్లడ్ శాంపిల్ కు పంపించామన్నారు. దాంట్లో పార్టిసిపెంట్స్ కు నోటీసులు ఇచ్చామన్నారు.

# అల్లు అర్జున్ కేసు చాలా చిన్నది.. ఆ విషయాన్ని ప్రభుత్వం మర్చిపోతుంది: బీజేపీ ఎంపీ రఘునందన్ రావు



శాసనసభ / హైదరాబాద్ : పుష్ప 2 ప్రీమియర్ షో సందర్భంగా డిసెంబర్ 4న సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో రేవతి అనే మహిళ మృతి చెందిన విషయం తెలిసిందే. ఆమె కుమారుడు శ్రీతేజ్ తీవ్ర గాయాల పాలు కాగా..ప్రస్తుతం హైదరాబాద్ కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. ఈ కేసులో ఏ 11 నిందితుడిగా అల్లు అర్జున్‌ను అరెస్టు చేయటం, ఆయన బెయిల్‌పై విడుదైలన సంగతి కూడా తెలిసిందే. అయితే అల్లు అర్జున్ వ్యవహారం సినిమా వర్సెస్ ప్రభుత్వం అన్నట్లుగా తయారైంది. పూర్తిగా రాజకీయ రంగు పులుముకుంది. కాంగ్రెస్ నేతలు అల్లు అర్జున్‌పై కేసును సమర్థిస్తుండగా.. ప్రతిపక్ష పార్టీల నేతలు ప్రభుత్వ తీరుపై మండిపడుతున్నారు. భద్రతా వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు హీరోపై కేసులు పెట్టారని మండిపడుతున్నారు.తాజాగా.. సంధ్య థియేటర్ ఘటన, అల్లు అర్జున్ అరెస్ట్ వ్యవహారంపై బీజేపీ ఎంపీ రఘునందన్ రావు స్పందించారు. అల్లు అర్జున్ కేసు చాలా చిన్నదని అభిప్రాయపడ్డారు. థియేటర్ వద్ద భద్రతా వైఫల్యం ఉన్న విషయాన్ని ప్రభుత్వం మర్చిపోయిందని చెప్పారు. ఆ విషయాన్ని పక్కనపెట్టి హీరోను మాత్రమే ప్రభుత్వం కారణంగా చూపుతోందని వ్యాఖ్యనించారు. ఒక తప్పును కప్పిపుచ్చే ప్రయత్నంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనేక తప్పులు చేస్తోందని ఆయన ఆరోపించారు.రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రకటన చేసిన తర్వాత.. అల్లు అర్జున్ ప్రెస్‌మీట్ పెట్టడాన్ని కొందరు తప్పుపడుతున్నారని.. ఆయన ప్రెస్‌మీట్ పెట్టడానికి వీలు లేనప్పుడు హైదరాబాద్ సీపీ వీడియోలు ఎలా విడుదల చేస్తారని ప్రశ్నించారు. ప్రభుత్వం కక్షగట్టినట్లు ప్రవర్తించడం సరికాదని రఘునంద్ హితవు పలికారు. రేవతి మరణం విచారకరమని.. ప్రభుత్వ వైఫల్యం కారణంగానే ఆమె మృతి చెందినట్లు చెప్పారు. చిన్నారి శ్రీతేజ్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ముగిసిన అల్లు అర్జున్ విచారణ ఇక ఈ కేసులో అల్లు అర్జున్ నేడు చిక్కడపల్లి పోలీస్ స్టేషన్‌లో విచారణకు హాజరయ్యారు. ఉదయం 11 గంటలకు స్టేషన్‌కు చేరుకోగా.. దాదాపు 2 గంటల పాటు ఆయన్ను విచారించారు. సిటీ సెంట్రలో జోన్ డీసీపీతో పాటు చిక్కడపల్లి ఏసీపీ, సీఐ ఆయన్ను విచారించారు. దాదాపు 50 ప్రశ్నలు అడిగినట్లు తెలిసింది. వీటిల్లో చాలా ప్రశ్నలకు అల్లు అర్జున్ సమాధానం చెప్పకుండా మౌనంగా ఉన్నాడని సమాచారం. న్యాయవాది అశోక్ రెడ్డి సమక్షంలో ఆయన స్టేట్‌మెంట్ రికార్డు చేసిన పోలీసులు ఇంటికి పంపించేందుకు ఏర్పాట్లు చేశారు. కాసేపట్లో అల్లు అర్జున్ స్టేషన్ నుంచి ఇంటికి చేరుకోనున్నారు.

# వ్యవసాయ భూముల్లో సోలార్ విద్యుత్ ఉత్పత్తి:భట్టి విక్రమార్క



శాసనసభ / హైదరాబాద్ : రాష్ట్రంలో ప్రధానమంత్రి కుసుమ్ కాంపోనెంట్- ఏ పథకం ద్వారా రైతుల పొలాల్లో సోలార్ విద్యుత్ ఉత్పత్తికి ఆదేశాలు జారీ చేసినట్టు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు.ఈ మేరకు మంగళవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ ప్రభుత్వం ప్రధానమంత్రి కిసాన్ ఊర్జా సురక్ష ఏవం ఉత్తాన్ మహాభియాన్ (పిఎం కుసుమ్) కార్యక్రమం ద్వారా రైతుల పొలాల్లో సోలార్ విద్యుత్తును ఉత్పత్తి చేసి వారికి అదనపు ఆదాయ మార్గాలను సృష్టించడం లక్ష్యంగా పెట్టుకుందని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు. ఈ పథకం కింద 0.5 మెగావాట్ల నుండి రెండు మెగావాట్ల వరకు సామర్థ్యం గల సోలార్ విద్యుత్ ప్లాంట్లను ఎండిపోయిన లేదా పాడుబడిన వ్యవసాయ భూములపై ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. ఈ విధంగా కాలుష్య రహిత విద్యుత్ ఉత్పత్తిని చేయడంతో పాటు రైతులకుఅదనపు ఆదాయాన్ని సమకూర్చే ప్రయత్నం చేస్తున్నామని డిప్యూటీ సిఎం వివరించారు. రైతులు తమ భూమిని సోలార్ విద్యుత్ ప్లాంట్ అభివృద్ధి కోసం డెవలపర్లకు లీజుకు ఇచ్చుకోవచ్చునని, అయితే ఈ సందర్భంలో భూమి యజమానికి డెవలపర్లకు మధ్య డిస్కమ్‌ల ద్వారా ఒప్పంద మేరకు లీజు మొత్తం అందించబడుతుందని తెలిపారు. రైతులు, రైతు బృందాలు, సహకార సంఘాలు, పంచాయతీలు, ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజర్లు (ఎఫ్‌పిఓ), వాటర్ యూజర్ అసోసియేషన్లు (డబ్ల్యుయుఏ) సైతం ఈ పథకం కింద దరఖాస్తు చేయవచ్చునని తెలిపారు. ఈ పథకం కోసం దరఖాస్తులు టిజిఆర్‌ఈడిసిఓ ద్వారా ఆన్‌లైన్‌లో సమర్పించాలని, లిస్టులో పేర్కొన్న సమీప సబ్ స్టేషన్‌ను ఎంపిక చేసుకుని అక్కడ సోలార్ విద్యుత్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసుకోవచ్చని తెలిపారు. డిస్కం ఉత్పత్తి చేసిన సోలార్ విద్యుత్తును రూ.3.13 కిలో వాట్ గంట (కెడబ్లుహెచ్) ధర వద్ద 25 సంవత్సరాల పాటు కొనుగోలు చేస్తుందని తెలిపారు.

( మొదటి పేజీ తరువాయి )

# వారు పడుతున్న ఇబ్బందిని రేవంత్ రెడ్డి, నేను గమనిస్తున్నాం

సర్పంచ్‌లు (మాజీ), స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు పడుతున్న ఇబ్బందులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తాను గమనిస్తున్నామని, అందుకే నిధులను విడుదల చేసే ఆలోచన చేస్తున్నట్లు తెలంగాణ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు.ఆయన ఈరోజు మీడియాతో మాట్లాడుతూ...సర్పంచ్‌లు, ఎంపీటీసీలు,జెడ్పీటీసీల (మాజీ) పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని భావిస్తున్నామన్నారు.అయితే ఈ నిధుల విషయంలో బీఆర్ఎస్ నేతలు ఎంత తక్కువగా మాట్లాడితే అంత మంచిదన్నారు.స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులు దాదాపు రూ.1,300 కోట్ల వరకు ఉన్నాయన్నారు.ఇందులో రూ.10 లక్షల లోపు బకాయిల విలువ దాదాపు రూ.400 కోట్లుగా ఉందన్నారు. తొలుత ఈ బిల్లులను విడుదల చేసే ఆలోచన చేస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం వారి బిల్లులను పెండింగ్‌లో పెట్టిందని ఆరోపించారు.

# సంధ్య థియేటర్ కేసులో ఏ-1 నుంచి ఏ-17 నిందితుల జాబితా ఇదే!

తొక్కిసలాట కేసులో నిందితులు వీరే...

ఏ-1గా అగమాటి పెదరామిరెడ్డి (థియేటర్ ఓనర్), ఏ-2గా అగమాటి చిన్నరామిరెడ్డి (థియేటర్ ఓనర్), ఏ3గా ఎం.సందీప్(పార్ట్‌నర్), ఏ-4గా సుమిత్ (పార్ట్‌నర్), ఏ-5గా అగమాటి వినయ్ (పార్ట్‌నర్), ఏ-6గా అశుతోష్ రెడ్డి (పార్ట్‌నర్), ఏ-7గా రేణుకాదేవి (పార్ట్‌నర్), ఏ-8గా అరుణారెడ్డి (పార్ట్‌నర్), ఏ-9గా నాగరాజు (మేనేజర్), ఏ-10గా విజయ్‌చందర్ (లోయర్ బాల్కానీ ఇన్‌చార్జ్) ఉన్నారు.ఏ-11గా అల్లు అర్జున్, ఏ-12గా సంతోష్ (అల్లు అర్జున్ పీఏ), ఏ-13గా శరత్ బన్నీ (అల్లు అర్జున్ మేనేజర్), ఏ-14గా రమేశ్ (సెక్యూరిటీ టీమ్), ఏ-15గా రాజు (సెక్యూరిటీ టీమ్), ఏ-16గా వినయ్ కుమార్(ఫ్యాన్స్ అసోసియేషన్), ఏ-17గా ఫర్వేజ్(బాడీగార్డ్), ఏ-18గా మైత్రీ మూవీస్ నిర్మాతలను రిమాండ్ రిపోర్టులో పేర్కొన్నారు.

# 17 మంది బాలలకు ప్రధాన మంత్రి, రాష్ట్రీయ పురస్కారాల ప్రదానం

కళ,సంస్కృతి, శౌర్యం, ఆవిష్కరణలు, సైన్స్ అండ్ టెక్నాలజీ, సామాజిక సేవ, క్రీడలు, పర్యావరణం తదితర ఏడు విభాగాలలో అసాధారణ విజయాలు సాధించిన బాలలకు ఈ అవార్డు వర్తిస్తుంది. ఈ అవార్డు గ్రహీతల్లో ఏడుగురు బాలురు కాగా, పదిమంది బాలికలు ఉన్నారు. వీరి ప్రతిభకు గుర్తింపుగా పతకం, సర్టిఫికెట్ , సైటేషన్ బుక్‌లెట్ ప్రదానం చేస్తారు. వీర్‌బాల్ దివాస్, ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల్ పురస్కార్‌ను దేశ వ్యాప్తంగా నిర్వహించనున్నామని , భారత యువకుల విజయాలు, సామర్థ్యాన్ని అంతటా తెలిసేలా చేస్తామని కేంద్ర మహిళా , శిశు అభివృద్ధి మంత్రిత్వశాఖ ఒక ప్రకటనలో తెలియజేసింది.

# హరీష్ రావుకు హైకోర్టులో ఊరట.. జిల్లా సెషన్స్ కోర్టు ఆదేశాలు సస్పెండ్

అదే సమయంలో ఫిర్యాదుదారుడు నాగవెల్లి లింగమూర్తికి నోటీసులు జారీ చేసింది.మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు కుంగుబాటుకు అప్పటి సీఎం కేసీఆర్, మంత్రి హరీష్ రావు కారణమంటూ లింగమూర్తి భూపాలపల్లి జిల్లా కోర్టులో ప్రైవేటు పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ స్వీకరించిన జిల్లా సెషన్స్ కోర్టు కేసీఆర్, హరీష్ రావులకు నోటీసులు పంపింది. దీంతో వారు తెలంగాణ హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. జిల్లా కోర్టులో దాఖలైన ప్రైవేటు కేసును కొట్టేయాలని కోరారు. ఈ మేరకు నేడు విచారణ జరిపిన హైకోర్టు న్యాయమూర్తి..ఆ నోటీసులను సస్పెండ్ చేసింది.కేసులో తదుపరి విచారణను ధర్మాసనం జనవరి 7కు వాయిదా వేసింది.ఇక కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం, మేడిగడ్డ కుంగుబాటుపై పీసీ ఘోష్ కమిషన్ విచారణ జరుపుతున్న సంగతి తెలిసిందే. విచారణలో భాగంగా ఇప్పటికే సీనియర్ ఐఏఎస్ అధికారులు జోషి, రజత్ కుమార్‌ను విచారించిన ఘోష్ కమిషన్.. ఇటీవల ఐఏఎస్ స్మితా సబర్వాల్, మాజీ సీఎస్ సోమేష్ కుమార్‌ను సైతం విచారించింది. ఈ క్రమంలో స్మితాను కమిషన్ ప్రశ్నించగా.. కొన్ని విషయాలు వెల్లడించినట్లు తెలిసింది. మేడిగడ్డ బ్యారేజీ విషయంలో కేబినెట్, సీఎంవోకి ఏ ఫైల్ రాలేదని స్మితా సబర్వాల్ వెల్లడించినట్లు సమాచారం. సీఎం సెక్రటరీగా జనరల్ కో ఆర్డినేషన్‌కే తన పని పరిమితమని చెప్పినట్లు తెలిసింది. కమిషన్ అడిగిన చాలా ప్రశ్నలకు స్మితా తెలియదనే సమాధానాన్నే విచారణలో వెల్లడించినట్లు తెలిసింది.కాళేశ్వరం ప్రాజెక్ట్‌తో తనకు ఎలాంటి సంబంధం లేదని మాజీ సీఎస్ సోమేశ్ కుమార్ సైతం కమిషన్‌కు తెలిపినట్లు తెలిసింది. ప్రాజెక్ట్ అప్రూవల్స్ సమయంలో తాను సీఎస్ లేదా ఇరిగేషన్ సెక్రటరీగా పనిచేయలేదని ఆయన వెల్లడించారు. ఇరిగేషన్ సెక్రటరీగా తాను మూడు నెలలు మాత్రమే పనిచేసినట్లు చెప్పిన సోమేష్ కుమార్.. ఆ సమయంలో ప్రాజెక్ట్ కోసం ఎలాంటి నిర్ణయాలు తీసుకోలేదని వెల్లడించారు.

# 42 శాతం రిజర్వేషన్లను ఎగవేసే ప్రయత్నం చేస్తే ఊరుకోబోము

కాంగ్రెస్ ప్రభుత్వం కులవృత్తులను కుదేలు చేస్తున్నదని విమర్శించారు. కుల వృత్తుల వారికి ప్రభుత్వం కనీస మద్ధతు ఇవ్వడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. అత్యధికంగా బిసి విద్యార్థులు లబ్ది పొందే ఫీజు రీయింబర్స్‌మెంట్, పూలే స్కాలర్‌షిప్ పథకాల నిధుల విడుదలలో ప్రభుత్వం జాప్యం చేయడం వల్ల వారు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. బిసిలు ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఐక్యతను చాటి హామీల అమలుకు ప్రభుత్వాన్ని నిలదీద్దామని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం బిసిలకు అన్యాయం చేస్తే బిఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోబోదని హెచ్చరించారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ హయాంలో బిసిల కోసం అనేక విప్లవాత్మక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టాలని, ఇప్పుడు వాటికి కాంగ్రెస్ ప్రభుత్వం తూట్లు పొడిచే ప్రయత్నం చేస్తున్నదని మండిపడ్డారు. ఇప్పటి వరకు బిసి సంక్షేమానికి ఎంత ఖర్చు చేశారని చెప్పాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో యునైటెడ్ ఫులే ఫ్రంట్ నాయకులు బొల్లా శివ శంకర్, తెలంగాణ ముదిరాజ్ మహాసభ నాయకులు కొట్టాల యాదగిరి ముదిరాజ్, దాసరి నరేష్ ముదిరాజ్, నాగభూషణం ముదిరాజ్, భిక్షపతి ముదిరాజ్, విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ చీఫ్, ఫౌండర్ విశ్వనాథుల పుష్పగిరి, జాతీయ సహాయ కార్యదర్శి చొల్లేటి ప్రభాకర్, అబ్బోజు రామ్ సుధాకరాచారి, హేమ జిల్లోజు, స్థపతి, యూత్ వింగ్ కార్యదర్శి నరేష్ చారి తదితరులు పాల్గొన్నారు.

PMR Publication,Thurkayamjal 4-136/12, 9100900918